రాష్ట్ర సీఈవో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు



కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు సిద్ధం

● 112 సీసీ కెమెరాలతో నిఘా ● మూడంచెల భద్రత
● సీఈవోకు వివరించిన కలెక్టర్

కడప(కలెక్టరేట్), మే 23: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి జిల్లా కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజుతో పాటు ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, నగర కమిషనర్ ప్రవీణ్‌చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్ హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ చెదురుమదురు సంఘటనలు మినహా అందరి సమష్టి కృషితో 13న రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించామన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4న జరిగే ఓట్ల లెక్కింపును ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. కచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఏ రోజున ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహిస్తామనే వివరాలను రాత పూర్వకంగా సంబంధిత అభ్యర్థులు, ఏజెంట్లకు తెలియజేయాలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణంలోకి అనుమతించరాదన్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపడుతున్నామన్నారు. మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. పార్లమెంట్, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు 14 చొప్పున ఈవీఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్‌కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద, స్ట్రాంగ్ రూముల వద్ద ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ సిబ్బందిని ఈనెల 25న ర్యాండమైజేషన్ ద్వారా నియమించనున్నామన్నారు. కౌంటింగ్ పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు సీఈవోకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

కమనీయం స్వామివారి తెప్పోత్సవం




కడప (కల్చరల్), మే 23: దేవుని కడప లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో చివరి రోజైన గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకూ తెప్పోత్సవం కమనీయంగా సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానముల అధ్వర్యంలో దేవుని కడప ఆలయ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమోహన్, త్రివిక్రమ్, సాయి, తరుణ్ సారథ్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారు ఆలయ సమీపంలోని పుష్కరిణిలో 7 ప్రదక్షిణలు గావించారు. శ్రీవారి తెప్పోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మహా మోసగాళ్లు..!



బుగ్గవంక పరివాహక ప్రాంత భూమి

● బుగ్గవంక స్థలానికి ఎసరు
● నకిలీ పత్రాలు తయారు చేసిన వైసీపీ బ్యాచ్
● జగన్నాటకంలో భాగంగా రిజిస్ట్రారు శాఖ అధికారులతో కుమ్మక్కు
● సొంత ఆస్తిగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం
● కడప బ్యాంకుల్లో రూ.40 కోట్ల మేర రుణాలు
● విషయం బయటికి పొక్కడంతో..
● పన్ను వేయాలంటూ సచివాలయ సిబ్బందిపై వత్తిడి



ఆర్ఎస్ఆర్‌లో బుగ్గవంక విస్తీర్ణం

(కడప-ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల జగన్ పాలనలో గతంలో ఎన్నడూ జరగని, చూడని అరాచకాలు, కబ్జాలు చోటు చేసుకున్నాయి. కడపలో వైసీపీ అండ్‌కో వాగులు వంకలు, చెరువులు ఇలా అన్నింటినీ ఆక్రమించేసి కోట్లాది రూపాయల ఆస్తులు కొట్టేశారు. కడప రెవెన్యూలో ఓ అనకొండ ఇక్కడే తిష్టవేసి కోట్లాది రూపాయల ఆస్తులను వైసీపీ అండ్ కోకు కట్టబెట్టిందని చెబుతారు. ఇక సీకేదిన్నెలో పనిచేసిన తహశీల్దార్లు తామేం తక్కువ కాదంటూ కొందరు వైసీపీ నేతలతో కుమ్మక్కై నగర శివారులోని వాగులు, వంకల భూముల పరాధీనం చేశారంటారు. రూరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేసే కొందరు అధికారులు విచ్చలవిడిగా అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడడంతో వేటు పడిందని చెబుతారు. వీళ్ల అక్రమాలు ఎంతగా ఉన్నాయంటే ఏకంగా బుగ్గవంక స్థలాన్నే నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకుని దాన్ని బ్యాంకులో పెట్టి రుణాలు తీసుకున్నారు. ఒకటి రెండు లక్షలు కాదు.. దాదాపు రూ.40 కోట్లు బ్యాంకు అధికారులు రుణం ఇచ్చారని చూస్తుంటే హవ్వా అనిపిస్తుంది. భూమిసాగులో ఉన్నా, పట్టాదారు పాస్‌పుస్తకాలు అన్నీ సవ్యంగా ఉన్నా కూడా బ్యాంకు అధికారులు రైతులకు పంట రుణాలు ఇవ్వాలంటే సవాలక్ష నిబంధనలు పెడతారు. కానీ ఇక్కడ గుడ్డిగా బుగ్గవంకకు బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు చర్చ నడుస్తోంది. సీకేదిన్నె పరిధిలోని బుగ్గవంక నుంచి రింగురోడ్డు మీదుగా విశ్వనాథపురం, ఎర్రముక్కపల్లె, నాగరాజుపేట మీదుగా అంబాభవానీవీధి వరకు వెళుతుంది. వర్షాకాలంలో గతంలో చాలాసార్లు బుగ్గవంక ఉధృతంగా ప్రవహించి కడపను ముంచెత్తింది. రక్షణ గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బుగ్గవంక కడప నగరం మధ్యలో వెళుతుంది. ఇరువైపులా గృహాలు ఉన్నాయి. ఇక్కడ సెంటు స్థలం లక్షల్లో ఉంటుంది. ఇక రిమ్స్ నుంచి సీకేదిన్నె పోలీసుస్టేషన్ రింగు రోడ్డు వెళ్లే రహదారిలో ఇరువైపులా వెంచర్లు వెలిశాయి. బుగ్గవంక పరివాహక ప్రాంతంలో వెంచర్లు వేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల భూములతో పాటు బుగ్గవంక పరివాహక భూములను ఆక్రమించి లేఅవుట్ వేసినట్లు చెబుతారు.


జగన్ ఐదేళ్ల పాలనలో కడపలో వైసీపీ అండ్ కో కొందరు భూముల కబ్జానే ధ్యేయంగా గడిపారంటారు. కడపను నాలుగు విభాగాలుగా విభజించుకుని వారి అనుచరులు పేట్రేగిపోయారు. ఒక్కో ప్రాంతాన్ని ఏలుతున్న ఓ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు తమ పరిధిలో కనిపించే ఖాళీ స్థలాలను కోడిగుడ్లు మింగేసినట్లు మింగేశారనే ప్రచారం ఉంది. ఇప్పుడు విశ్వనాథపురం సమీపంలో ఏకంగా 30 ఎకరాల బుగ్గవంకు స్పాట్ పెట్టి రిజిస్ట్రేషన్ చేయించుకుని బ్యాంకులో రుణాలు తీసుకున్నారనే ప్రచారం హాట్‌టాపిక్‌గా మారింది.

బుగ్గవంకకే స్పాట్

ఇప్పటిదాకా వాగులు వంకలు చెరువుతట్టు భూముల్లో ఎలాంటి పట్టాలు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అవన్నీ వైసీపీ అండ్ కో పట్టించుకున్నట్లు లేదు. ఏకంగా బుగ్గవంకకే స్పాట్ పెట్టారు. ఊటుకూరు రెవెన్యూ పొలం సర్వేనెం.235లో 42.78 ఎకరాల వాగు భూమి ఉన్నట్లు ఆర్ఎస్ఆర్‌లో ఉంది. దాన్ని అడంగల్‌కు వచ్చేసరికి 36.94 ఎకరాలుగా చూపించారు. ప్రస్తుతం 'మీభూమి' పోర్టల్‌లో కూడా ఇంతే ఉంది. ఆర్ఎస్ఆర్‌కు అడంగల్‌లలో భూమికి వచ్చేసరికి 5.22 ఎకరాలు తగ్గిపోయింది. ఇక్కడ వెంచర్లు వేసుకునేందుకు అనువుగా ఉండడం, చుట్టుపక్కల ఇళ్లు పడడంతో ఈ స్థలాలకు మంచి డిమాండ్ ఉంది. ఇదే అదనుగా భావించి వివిధ సర్వేనెంబర్లు సృష్టించి ఫేక్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఏకంగా రిజిస్ట్రేషనే చేసుకున్నారు. రూరల్ కార్యాలయంలో పనిచేసిన ఓ అధికారి ఈ బ్యాచ్‌తో కుమ్మక్కై అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడ్డారని చెబుతారు. తప్పుడు పత్రాలను చేసిన బ్యాచ్ వీటిని ఏకంగా కడపలోని వివిధ బ్యాంకుల్లో పెట్టి సుమారు రూ.40కోట్లు రుణాలు తీసుకున్నట్లు చెబుతున్నారు. రైతులకు అన్ని పత్రాలు ఉన్నా రుణం ఇవ్వాలంటే సవాలక్ష కొర్రీలు వేసి ఇబ్బందులు పెట్టే బ్యాంకు అధికారులు అంత పెద్దఎత్తున రుణాలు ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల గుట్టురట్టు చేసేందుకు కొందరు సమాచారచట్టం కింద దరఖాస్తు చేయడం, ఇది పెద్దగా చర్చ నడుస్తుండడంతో ఈ ఫేక్ రిజిస్ట్రేషన్లకు పన్నులు వేయించేందుకు రెండురోజులుగా వార్డు సచివాలయ సిబ్బందిపై వత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

రైల్వే భూములనూ ఆక్రమించేశారు

విశ్వనాథపురంలో రైల్వే క్వార్టర్స్ వద్ద ఓ వెంచర్ వేశారు. ఇక్కడ సొంత భూములతో పాటు రైల్వే భూములు బుగ్గవంక భూములు కలుపుకుని వెంచర్లు వేశారు. అక్కడ అక్రమాలు, భూకబ్జాలపై ఆంధ్రజ్యోతి పలు మార్లు కథనాలు ప్రచురించింది. అధికారులు స్పందిస్తూ ఆ అక్రమాలు కొన్ని చోట్ల తొలగిస్తూ వచ్చారు. రైల్వే స్థలాన్ని కూడా ఆక్రమించేసి వెంచర్లు వేసినట్లు గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి కన్వీనరు అంజనేయులు, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నేతలు మల్లిఖార్జున, సీఆర్‌వీ ప్రసాద్, జేవీ రమణ, గురప్ప, రామాంజనేయులు ఇటు రెవెన్యూ అటు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కడప రైల్వేస్టేషన్‌కు నీటిని సరఫరా చేసేందుకు గాను ఇక్కడ సంప్ వాటర్‌ట్యాంకు నిర్మించారు. అయితే వాటిని కూడా చదును చేశారని రైల్వే అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో రైల్వే అధికారులు సర్వే చేసి స్థలం ఆక్రమణకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఆక్రమణలు తొలగిస్తామని అన్యాక్రాంతమైన భూముల స్థలాలు స్వాధీనం చేసుకుంటామని చెప్పుకొచ్చారు.



బుగ్గవంక మ్యాప్



Adangal Report

కోడుమూరు బస్సు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతి



లక్ష్మి (ఫైల్ ఫొటో)



గోవర్ధని (ఫైల్ ఫొటో)

మైదుకూరు, మే 23: కర్నూలు జిల్లా కోడుమూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మైదుకూరుకు చెందిన ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. వేసవి సెలవుల నిమిత్తం హైదరాబాదులోని బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా.. మైదుకూరు పట్టణంలోని రజక వీధికి చెందిన కొత్తపల్లె సురేశ్, కవితల కుమార్తె గోవర్ధని(7), నంద్యాల రోడ్డులోని పోలమ్మగారి వెంకటేశ్, పద్మావతిల కుమార్తె లక్ష్మి(13) మరో ఇద్దరు బంధువుల అమ్మాయిలను తీసుకుని వేసవి సెలవుల నిమిత్తం క్రిష్ణవేణి (గోవర్ధని మేనత్త) హైదరాబాదు వెళ్లారు. తిరిగి ఆమె పిల్లల్ని తీసుకుని హైదరాబాదు నుంచి ఓ ప్రైవేట్ బస్సులో బయలుదేరింది. ఈ క్రమంలో కోడుమూరు వద్ద బస్సు బోల్తాపడడంతో క్రిష్ణవేణి సహా మరో 40 మందికి గాయాలయ్యాయి. క్రిష్ణవేణికి రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మైదుకూరుకు చెందిన గోవర్ధని, లక్ష్మి మృతి చెందారు. దీంతో రజక కాలనీలో విషాదం నెలకొంది.



సచివాలయాలు ఖాళీ

● కనిపించని ఉద్యోగులు
● కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలకు పాట్లు
● ఎన్నికల విధులతో ఆగిన సర్టిఫికెట్ల జారీ
● నూతన విద్యా సంవత్సరం ఆరంభంలో ఆగచాట్లు
● లెక్కింపునకు 13రోజులున్నా పట్టించుకోని అధికారులు
● ఇబ్బందుల్లో ప్రజలు

పులివెందుల టౌన్, మే 23: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలు ఉద్యోగులు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సమయపాలన పాటించలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయంలో వివిధ రకాల పదవుల్లో 11 మంది సిబ్బందిని నియమించారు. కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, 1బి, అడంగల్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితరాల కోసం నిత్యం జనం సచివాలయానికి వస్తుంటారు. ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలకే సచివాలయం తెరవాలి. సిబ్బంది మొత్తం హాజరవాలి. సచివాలయ ఉద్యోగులు 11 గంటలైనా విధులకు రావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం ఉదయం 11గంటలు అయినా కొన్ని సచివాలయాల్లో ఒకరో ఇద్దరో ఉద్యోగులకు మించి మిగిలిన వారు పత్తాలేకుండా పోయారు. వివిధ పనుల నిమిత్తం ఫోన్‌లో సంప్రదించగా కంప్యూటర్లు పనిచేయడం లేదని, ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లారని, ఎన్నికల పనుల్లో ఉన్నామని సమాధానం చెప్పినట్లు బాధితులు వాపోతున్నారు. మరికొంతమంది సిబ్బంది సెలవుల్లో ఉన్నామని చెబుతున్నారు.

ఉన్నత విద్యకు అర్హత సాధించిన విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణపత్రాల జారీలో చాలా జాప్యం జరుగుతోంది. ఎన్నికల కోడ్ అమలు ప్రారంభం నుంచి రెవెన్యూ శాఖ నుంచి జారీ కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు రాక విద్యార్థులలో ఆందోళన మొదలైంది. పులివెందుల రెవెన్యూ కార్యాలయం అధికారులు, సిబ్బంది ఎన్నికలు ముగిసినా సర్టిఫికేట్ల అప్రూవల్ చేయడం లేదు. దీనితో విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, అలాగే రైతులకు సంబంధించి 1బి, అడంగల్, మ్యుటేషన్, అడంగల్ కరక్షన్, రీప్లేస్‌మెంట్ పాస్‌బుక్ జారీలో జాప్యం జరుగుతోంది.

ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయినా వెబ్‌సైట్లు ఓపెన్ కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సచివాలయం సిబ్బంది నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారు. నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో ధ్రువీకరణ పత్రాలు అవసరం పెరిగింది. నూటికి 90శాతం మంది విద్యార్థులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఆయా విద్యా సంస్థలలో 80శాతం పైబడి అడ్మిషన్లు అయిపోయాయి. ఆయా కళాశాలల్లో చేరేందుకు ధ్రువీకరణ పత్రాల అవసరం ఉంటుంది. దీనితో ఇప్పటికే విద్యార్థులు సచివాలయం, మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకు న్నారు. అయితే ఎలక్షన్ల విధుల్లో ఉన్నామని, అందువల్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని రెవెన్యూ అధికారులు సమాధానం ఇస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పూర్తయి 10 రోజులు పూర్తయినా.. ధ్రువీకరణ పత్రాలకోసం దరఖాస్తు చేసుకున్న వారు సచివాలయాలకు, తహశీల్దార్ కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఓట్ల కౌంటిం గ్‌కు 13రోజులు ఉన్నప్పటికి సర్టిఫికెట్లకు తిప్పలు తప్పడం లేదు. రోజులు గడుస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాల్సిన అవసరం ఉంది. పట్టణంలో పలు సచివాలయాల్లో తలుపులు తెరిచి సిబ్బంది ఎవరు లేకపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విలువైన వస్తువులు పోతే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యతారాహిత్యంగా ఉన్న సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సిబ్బంది సచివాలయాలకు వెళ్లాల్సిందే..

సచివాలయ సిబ్బందికి ఎలక్షన్ విధులు ముగిశాయి. ఇకపై వారు సచివాలయాలకు వెళ్లాల్సిందే. సమయపాలన పాటించని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం. పెండింగ్‌లో ఉన్న కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, 1బి, అడంగల్, ఫ్యామిలీ మెంబర్‌తో పాటు అన్ని సర్టిఫికెట్లను జారీ చేస్తాం. సచివాలయంలో రెవెన్యూపరంగా అందే సేవలపై సిబ్బందికి నిర్దిష్ట సూచనలు ఇచ్చాం. సచివాలయ సేవలపై తహశీల్దార్, ఎంపీడీఓలు పర్యవేక్షణ జరపాలని తెలియజేశాం. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని వైర్‌లెస్ టాకీలు ఇచ్చాం.

- వెంకటేశులు, ఆర్డీవో, పులివెందుల

ప్రొద్దుటూరులో ఆగని ఇసుక దందా

● నంద్యాల, ప్రకాశం జిల్లాలకు తరలింపు
● ఆంధ్రజ్యోతి కథనంతో పోలీసుల తనిఖీలు
● పట్టుబడ్డ రెండు భారీ ఇసుక లారీలు



నంగనూరు పల్లె సమీపంలో రామాంజనేయపురం వద్ద ఇసుక డంపు

ప్రొద్దుటూరు, మే 23: ప్రొద్దుటూరులో ఇసుక దందా ఆగడంలేదు. ఒకవైపు పత్రికల్లో కథనాలు వస్తున్నా ఇసుక మాఫియా ఏమాత్రం భయంలేకుండా యథేచ్ఛగా అక్రమ రవాణా సాగిస్తోంది. పోలీసు, ఎస్ఈబీ శాఖలలో కొందరు అధికారులకు, సిబ్బందికి ఇసుక మామూళ్లు ఉండటంతో ఇసుకాసురులకు భయంలేకుండా పోయిందని చెబుతున్నారు. కొందరు సిబ్బంది ఇసుక మాఫియాకు దగ్గరుండి మరీ సహకరిస్తున్నట్లు సమాచారం.

నంగనూరుపల్లె కేంద్రంగా..

ప్రొద్దుటూరు మండల పరిధిలోని నంగనూరుపల్లె కేంద్రంగా అధికార వైసీపీ నేతలు కొందరు ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు. రామాంజనేయపురం వద్ద ఇసుక డంపులు ఏర్పాటు చేశారు. నదిలో నుంచి రాత్రిపూట ఇసుకను డంపులకు తోలుతారు. అక్కడి నుంచి నేరుగా 18 టైర్ల భారీ లారీలకు ఎక్స్‌కవేటర్లతో లోడ్ చేసి నంద్యాల, ప్రకాశం జిల్లాలకు తరలిస్తున్నారు. అక్కడ ఒక్కొక్క లారీ ఇసుక లక్ష రూపాయలకు పైగా విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి కథనంతో పోలీసుల తనిఖీలు


'ఆగని ఇసుక దందా' పేర ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన కథనంతో ప్రొద్దుటూరు పోలీసులు గురువారం ఉదయం తెల్లవారుజామున 4.30 గంటలకు ఎర్రగుంట్ల బైపాస్‌లోని వాసవి సర్కిల్లో తనిఖీలు చేపట్టారు. ఎర్రగుంట్ల రోడ్డు నుంచి వాసవి సర్కిల్‌కు చేరుకున్న రెండు భారీ ఇసుక లారీలను ఒన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ లారీల్లో ఇసుకను ప్రకాశం జిల్లా గిద్దలూరు టౌన్‌కు చెందిన చింతంరెడ్డి తిరుమల రెడ్డి, నంద్యాల జిల్లా పాములపాడుకు చెందిన లింగస్వామి అక్రమంగా తరలిస్తుండగా ఒన్‌టౌన్ సీఐ శ్రీకాంత్, ఎస్ఐ షైమావతిల ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకున్నారు. ఏపి 39/వీఏ 3555, ఏపీ 39/టిఈ 9855 నెంబరు గల ఈ లారీలను స్వాధీనం చేసుకుని ఒన్‌టౌన్ పోలీసుస్టేషనుకు తరలించారు. ఈ లారీల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని, వీరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని సీఐ శ్రీకాంత్ తెలిపారు.



వన్‌టౌన్ పోలీసులు సీజ్ చేసిన ఇసుక లారీ

పచ్చిరొట్ట కోసం ఎదురుచూపులు

● పంపిణీకి నోచుకోని జీలగ విత్తనాలు
● 5,643 మంది రైతులు రిజిస్ట్రేషన్
● రూ.8,42,900 రైతు వాటా చెల్లింపు
● పట్టించుకోని ప్రభుత్వం
● మండిపడుతున్న అన్నదాతలు



కడప(రూరల్) మే 23: ఖరీఫ్‌లో వరిపంట సాగుకు అవసరమైన పచ్చిరొట్ట ఎరువుల విత్తనం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి విత్తనం గింజలు అందకపోవడంతో మండి పడుతున్నారు. 5,355 క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు జిల్లాకు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ఇందులో జీలగ విత్తనాలు 4,780 క్వింటాళ్లు, జనుము విత్తనాలు 463 క్వింటాళ్లు, పిల్లపెసర విత్తనాలు 80 క్వింటాళ్లు కేటాయింపులు జరిగాయన్నారు. అవసరం ఉన్న రైతులు వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకొని వారి వాటా చెల్లించాలని అధికారులు అర్భాటంగా ప్రకటనలు చేశారు. దీంతో జిల్లాలోని దాదాపు 5,643 మంది రైతులు పచ్చిరొట్ట నిత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకొని తమ వాటా కింద 50 శాతం మేర ప్రభుత్వానికి రూ.8,42,900లు చెల్లించారు. ఇందులో జీలగ విత్తనాల కోసం 5,206 మంది రైతులు రూ.7,39,000లను చెల్లించి 1479 క్వింటాళ్ల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. జీలగ విత్తనాలు ప్రభుత్వం నుంచి సరఫరా కాకపోవడంతో రైతులు అందోళన చెందుతున్నారు. ప్రభుత్వాన్ని నమ్మి చేతిలో ఉన్న డబ్బులను చెల్లించామని ఇలా తిప్పలు పెడతారని ఊహించలేదని, ప్రైవేటు డీలర్ల వద్ద తెచ్చుకునేందుకూ ఇప్పుడు వీలులేదని వీరు వాపోతున్నారు. ఒకటి రెండు రోజుల్లో జీలగ విత్తనాలను సరఫరా చేయకపోతే ఆందోళనబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

32,000 హెక్టార్లలో వరిసాగు

జిల్లాలో 2024 ఖరీఫ్‌లో 70,000 హెక్టార్లలో పలు రకాల పంటల సాగుకు లక్ష్యం కాగా ఇందులో ఆహారధాన్యాల కింద ప్రధాన పంటగా వరిని 32,000 హెక్టార్లలో సాగు చేయనున్నారు. ఖరీఫ్ సాగులో ఇంచుమించు సగం మేరకు వరి సాగు అవుతుంది. దీనికి అవసరమైన పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను మాత్రం ప్రభుత్వం సకాలంలో అందించకపోవడంతో రైతులు మండిపడుతున్నారు. జిల్లాలో తొలకరి వర్షాలు కాస్త ముందుగానే పలకరించాయి. ఇప్పటికే జిల్లా అంతటా రెండు, మూడు పదున్ల వానలు పడ్డాయి. దీంతో ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. పంట దిగుబడి, నాణ్యతకు పచ్చిరొట్ట ఎరువులు కీలకం. సాగుకు ముందుగానే వాటిని ఉపయోగిస్తే అధిక దిగుబడులు వస్తాయి. అలాంటి విత్తనాలను ప్రభుత్వం సకాలంలో అందజేయడం లేదు. ఇప్పటికే దుక్కులు దున్నిన రైతులు పొలాల్లో భూసారం పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలకోసం ఎదురుచూస్తున్నారు. పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకుని డబ్బులు కట్టిన రైతుల తాకిడితో ఆర్బీకేల సిబ్బంది ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

అధికారుల ప్రకటన ఇలా

'జిల్లాకు 4,780 క్వింటాళ్ల జీలగ విత్తనాలు మంజూరయ్యాయి. వీటిని ఆయా మండలాల వారీగా కేటాయించాము. వరిసాగు రైతులందరు వారి ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్ తీసుకుని వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించి రైతువాటా చెల్లించి నమోదుచేసుకోవాలి. జీలగ విత్తనాలు ఒక ఎకరాకు 10 కిలోల చొప్పున గరిష్ఠంగా 50 కిలోల వరకు ఇస్తాం. 10 కిలోల బ్యాగు పూర్తి ధర రూ.880 కాగా 50 శాతం సబ్సిడీ పోను రూ.440 రైతు వాటాగా చెల్లించాలి. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని జిల్లా వ్యవసాయాధికారి ఈ నెల 16వ తేదీన ప్రకటించారు. నేటికి ఎడు రోజులు కావస్తున్నా ఇంత వరకు మండలాలకు జీలగ విత్తనాలను కేటాయించలేదు. ప్రభుత్వ తీరుపై రైతు సంఘాలు మండిపడుతున్నాయి. ఖరీఫ్ పనులు ప్రారంభమైనా ఇంతవరకు వరి సాగుకు అవసరమైన జీలగ విత్తనాలు పంపిణీ చేయకపోవడంతో అధికారుల తీరును ఎండగడతామంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో పంపిణీ చేయకపోతే రైతుల పక్షాన ఆందోళనలు చేయాల్సి వస్తుందని రైతు సంఘాల నాయకులు దస్తగిరిరెడ్డి, చంద్ర హెచ్చరించారు.





1200 క్వింటాళ్లు వచ్చాయి..

జీలగ విత్తనాల పంపిణీలో కాస్త అలస్యం అయింది. గురువారానికి 1200 క్వింటాళ్లు వచ్చాయి. మరో నాలుగైదు రోజుల్లో జిల్లాకు కేటాయించిన మొత్తం విత్తనాలు వస్తాయి. ఇప్పటికి వచ్చిన విత్తనాలను ప్రాధాన్యక్రమంలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నాం.

- ఏ.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి

అట్టహాసంగా లక్ష్మీనరసింహస్వామి గరుడసేవ



కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి సి.రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ, ఎం.లక్ష్మీనరసయ్య

రాజంపేట, మే 23: మండలంలోని భువనగిరిపల్లె లక్ష్మీనరసింహస్వామి వార్షిక బహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గరుడసేవ కార్యక్రమాన్ని వేదపండితుల వేద పారాయణం మధ్య అట్టహాసంగా నిర్వహించారు. పెంచల నరసింహస్వామి గోవిందా.. భువనగిరిపల్లె లక్ష్మీనరసింహస్వామి గోవిందా.. ఆపద్బాంధవా గోవిందా.. అనాధ రక్షక గోవిందా.. అంటూ భక్తుల నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సి.రామచంద్రయ్య, ఆయన కుమారుడు యువనేత విష్ణువర్దన్, మాజీ సర్పంచ్ ఎంఎల్ నారాయణ, ఆలయ ధర్మకర్తలు హరిప్రసాద్, వెంకటరమణ, నామాల రాజశేఖర్, కంబయ్యగారి సుబ్బనరసింహులు, లక్ష్మీనరసయ్య, సుబ్బనరసయ్య, భువనగిరిపల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై నారాపురం వెంకటేశ్వరస్వామి



జమ్మలమడుగు, మే 23: జమ్మలమడుగులో గురువారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనారాపురం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైభవంగా ఊరేగింపు చేశారు. ఉదయం 8 గంటలకు స్వామివారిని ముత్యపుపందిరి వాహనంలో ఊరేగించారు. అనంతరం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజసం, సాయంత్రం 6 గంలకు ఊంజల్‌సేవ, అనంతరం 7 గంటలకు అన్నమాచార్య కీర్తనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణలో ప్రొద్దుటూరుకు చెందిన మహిళలు నృత్యపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అల్లాడుపల్లె, జమ్మలమడుగు, మైలవరం మండలంలోని వేపరాల తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు కోలాటం నిర్వహించారు. అనంతరం 7.30 గంటలకు శ్రీదేవి, భూదేవి శ్రీ నారాపురం వేంకటేశ్వరస్వామి సింహవాహనంపై ఊరేగించారు. అనంతరం రాత్రి 9 గంటలకు హరికథ నిర్వహించారు.

వైభవంగా నరసింహస్వామి కల్యాణోత్సవం





ఈటిమార్పురం గుట్టపై జరుగుతున్న ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత నరసింహస్వామి కల్యాణానికి అమ్మవారికి ఆడబిడ్డ సాంగెం తీసుకు వస్తున్న యానాదులు

పెనగలూరు, మే 23: మండలంలోని ఈటిమార్పురం గుట్టపైన వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిసమేత నరసింహస్వామి కల్యాణోత్సవం బుధవారం రాత్రి కన్నుల పండువగా నిర్వహించారు. టీటీడీకి చెందిన బాలాజీస్వామి పండితుల బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. నాయుడువారిపల్లె, కురవరి గ్రామాల్లో వున్న చెంచు వంశస్థులు తమ ఆడబిడ్డ అయిన చెంచులక్ష్మి, ఆదిలక్ష్మిలకు పూలు, పండ్లు, దివ్య ఔషదాలు శ్రీవారికి సమర్పించారు. భారీగా భక్తులు వచ్చి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం గరుడ వాహనంపై ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో కల్యాణోత్సవ దాతలు బత్తిన తిరుపాల్‌రెడ్డి, పద్మజ, చిన్నగుండాల్‌రెడ్డి, పెద్ద గుండాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, నరసరాజు, పెంచల రత్నం, పెంచల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం నాయుడువారిపల్లెలో, శనివారం తూర్పుపల్లెలలో గ్రామోత్సవం జరుగుతుందని గ్రామోత్సవ పెద్దలు తెలిపారు. ఆదివారం ఈటిమార్పురం దళితుల ఆధ్వర్యంలో రథోత్స కార్యక్రమం జరుగనుందని తెలిపారు.

ఉద్యోగి పదోన్నతిలో అక్రమాలు

ప్రొద్దుటూరు, మే 22: ఆర్టీపీపీలో ఓ ఉద్యోగి పదోన్నతిలో అక్రమాలు చోటు చేసుకున్నాయి. ల్యాబ్ టెక్నీషియన్‌గా చేరిన ఆ ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో ఆ ఉద్యోగిని ఇటీవల తిరిగి టెక్నికల్ విభాగానికి బదిలీ చేశారు. వివరాలు ఇలా..

జిల్లాలోని డాక్టర్ ఎంవీర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్టీపీపీ)లో ఒకరు 2003లో ల్యాబ్‌టెక్నీషియన్‌గా ప్రాజెక్టు హాస్పిటల్‌లో చేరారు. ఏడేళ్ల తరువాత 2010లో మెడికల్ సర్వీసు నుంచి అకౌంట్ సర్వీసుకు కన్వర్షన్ పెట్టుకున్నారు. ల్యాబ్‌టెక్నీషియన్‌గా టెక్నికల్ కోర్సు చేసిన ఆ ఉద్యోగి డిగ్రీ బీఏ సర్టిఫికెట్‌తో కన్వర్షన్ పెట్టుకుని లోయర్ డివిజన్ క్లర్క్ (ఎల్‌డీసీ)గా పదోన్నతి పొందారు. ఆ తరువాత మరో పదేళ్లకు 2020లో మళ్లీ అప్పర్ డివిజన్ క్లర్క్ (సీనియర్ అసిస్టెంట్)గా పదోన్నతి పొందారు. ఆ తరువాత 2023లో 159 జీవో ఆధారంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కోటాలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పదోన్నతికి యత్నించి ఎంపికయ్యారు. అయితే అప్పటికే జేఏవో పదోన్నతిలో ఉన్న ఓ ఉద్యోగికి రివర్షన్ ఇచ్చి ఆస్థానంలో ఆమెకు ప్రమోషన్ ఇవ్వాలని చూడటంతో ఆ ఉద్యోగి అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆమెకు ల్యాబ్ టెక్నీషయన్ నుంచి జేఏవో వరకు ఎలా పదోన్నతి వచ్చిందో ఆరా తీశారు. ఇందులో బాగంగా ఆమె విద్యార్హతలు సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకోవడంతో ఏకకాలంలో ఆమె రెండు కోర్సులు చేసినట్లు గుట్టు రట్టయింది. ఏకకాలంలో ఆమె రెండు కోర్సులు చేసినట్లు బాధిత ఉద్యోగి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ (సీఈ) గౌరీపతిని వివరణ కోరగా విద్యాభ్యాస ధ్రువపత్రాలను పరిశీలనకు పంపామని అవి సరైనవని తేలిందన్నారు. ఏకకాలంలో రెండు కోర్సులు చేసినా చెల్లుబాటు అవుతుందని ఆమె పదోన్నతికి సమస్యలేదని తెలిపారు. ఈ ఆరోపణల క్రమంలో ఏప్రిల్ 30న అకౌంట్స్ సర్వీసు నుంచి ఆ ఉద్యోగిని ఈఈ టెక్నికల్ విభాగానికి బదిలీ చేయడం గమనార్హం.

నిధి పోర్టల్‌తో సేవలు సులభతరం

శాఖపరమైన విచారణలను సకాలంలో పూర్తిచేయాలి ● రాయలసీమ జోనల్ సమావేశంలో ఈఎన్‌సీ బాలునాయక్



మాట్లాడుతున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ బాలునాయక్

కడప(రూరల్), మే 23: రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన నిధి పోర్టల్‌ను వందశాతం ఉపయోగించి తద్వారా సేవలను సులభతరం చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) బాలునాయక్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశహాలులో గురువారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖ రాయలసీమ జోనల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖలో టెక్నికల్ పరంగా పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఇందులో బాగంగా సీఎఫ్‌ఎంఎస్ స్థానంలో నిధి పోర్టల్‌ను తీసుకొచ్చారన్నారు. నిధి పోర్టల్ వినియోగం ద్వారా పని వేగవంతంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నిధిపోర్టల్ వినియోగంలో ఇతర ఇంజనీరింగ్‌శాఖల కన్నా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ముందువరసలో ఉందన్నారు. జూలై, ఆగస్టు మాసాల నుంచి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖకు సంబంధించిన పనులన్నీ పూర్తిస్థాయిలో నిధిపోర్టల్ ద్వారానే చేపట్టాలని ఆదేశించారు. ఇకపై డీపీఆర్ అంచనాల తయారీ, టెక్నికల్ శాంక్షన్, పరిపాలనా అనుమతులు తదితర అంశాలన్నీ నిధిపోర్టల్ ద్వారానే నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మే 20న విజయవాడలో జోన్ 2 సమావేశాన్ని, 21న గుంటూరులో జోన్ 3 జోనల్ సమావేశాన్ని నిర్వహించి నిధిపోర్టల్ వినియోగంపై అవగాహన కల్పించి అక్కడి అధికారుల సమస్యలను అభిప్రాయాలను తెలుసుకున్నామన్నారు. ప్రస్తుతం కడపలో రాయలసీమ జోన్ 4 సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. 25న విశాఖపట్నంలో జోన్ 1 జోనల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. విధినిర్వహణలో ఎలాంటి పొరపాట్లు చేయరాదన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. శాఖ పరమైన విచారణలను సకాలంలో పూర్తిచేయాలన్నారు.

పవర్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన

నిధిపోర్టల్, టెంప్లెంట్స్ ఇతర అంశాలపై పవర్ ప్రజంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు.

అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్, టెక్నికల్ శాంక్షన్, అగ్రిమెంట్, ఈ ఎంబుక్, రోడ్డు పనులు, బ్రిడ్జిపనులు, బిల్డింగ్ పనుల మెజర్మంట్ తదితర వివరాలను నిధిపోర్టల్‌లో ఎలా పొందుపరచాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్లు అమర్‌నాథరెడ్డి, కృష్ణారెడ్డి, ఈఎన్‌సీ స్టాఫ్ విద్యాధరరావు, రమణకుమార్, శివప్రసాద్, కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల ఎస్‌ఈలు శ్రీనివాసులరెడ్డి, వీరాస్వామి, సుబ్రమణ్యం, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు రాయలసీమ జోన్ పరిధిలోని పీఆర్, క్వాలిటీకంట్రోల్ శాఖలకు చెందిన ఈఈలు, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

26న పురుషుల క్రికెట్ ఎంపికలు

కడప (స్పోర్ట్స్), మే 23: కడప నగరం రిమ్స్ సమీపంలోని వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఈనెల 26 ఉదయం 7 గంటలకు అండర్-16 పురుషుల క్రికెట్ ఎంపికలు జరగనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్‌కార్డు కాపీ, పుట్టిన తేదీ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, స్టడీ సర్టిఫికెట్ ఒరిజినల్స్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్, కిట్ బ్యాగ్, తప్పక వెంట తీసుకురావాలన్నారు. కాగా అండర్-16 కట్ ఆఫ్ డేట్‌గా 2008 సెప్టెంబర్ 1 నుంచి 2010 ఆగస్టు 31 మధ్య జన్మించిన వారు అర్హులన్నారు.

గుండెపోటుతో సంజీవరెడ్డి మృతి



మైదుకూరు, మే 23: వరదా అగ్రిటెక్ నిర్వాహకుడు, కొత్త సాయిబాబా ఆలయ నిర్మాణకర్త అమ్మిరెడ్డి సంజీవరెడ్డి (70) గురువారం తెల్లవారు జామున మైదుకూరులో గుండెపోటుతో మృతిచెందారు. ఇంట్లో నిద్రిస్తుండగా గుండెపోటు రావడంతో వెంటనే వాహనంలో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం మైదుకూరు మండలం డయాంఖాన్‌పల్లెలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

కనులపండువగా కల్యాణోత్సవం



రాపూరు(డక్కిలి), మే 23 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో గురువారం ఉదయం చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి సమేత పెంచలస్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. ముందుగా కల్యాణ మండపాన్ని శోభాయమానంగా అలంకరించి, వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నమధ్య స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఆలయ అధికారులు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామి కల్యాణంతోపాటు పలు జంటలు సాముహిక వివాహాలు చేసుకొని ఒక్కటయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని తిలకించారు.కాగా వివిధ మండపాల్లో జరిగే విశేష పూజాకార్యక్రమాలను భారీ స్ర్కీన్ల ద్వారా భక్తులు వీక్షించే అవకాశం కల్పించారు. కల్యాణం అనంతరం ఆలయ అర్చకులు చేపట్టిన ఎదుర్కోలు ఉత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏసీ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, డీసీ కే విజయసాగర్ సాగరబాబు, ఆలయ ఇన్స్పెక్టర్ హరీష్, ప్రధాన అర్చకులు రామయ్యస్వామి, శశికుమార్ స్వామి, గుండ్లూరు సీతారామయ్య, పెంచలయ్య, బాలాజీ, మధు స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

గురువారం రాత్రి ఉభయ దేవేరులతో కలిసి పెంచలస్వామి తిరుతేరుపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను కొలువు దీర్చి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయం నుంచి కోన ముఖద్వారం వరకు భక్తులు రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు.

గంగనపల్లి ఉపాధ్యాయుడికి మూడు బంగారు పతకాలు



పతకాలతో శివశంకర్‌రెడ్డి

కడప (స్పోర్ట్స్), మే 23: పెండ్లిమర్రి మండలం గంగనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బుగ్గేటి శివ శంకర్‌రెడ్డి మూడు బంగారు పతకాలు సాధించారు. ఈనెల 22 నుంచి 23 వరకు హైదరాబాద్ గచ్చి బౌలి స్టేడియంలో మొదటి ఫెడరేషన్ కప్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్- 2024 పోటీలు జరిగాయి. పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్, మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పాన్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్‌లో శివశంకర్‌రెడ్డి 45+ఏజ్ విభాగంలో సత్తా చాటి ఏకంగా మూడు బంగారు పథకాలు సాధించారు. హైజంప్‌తో పాటు లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్ విభాగాలలో ప్రథమ విజేతగా నిలిచి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపచేశారు. అలాగే నవంబర్‌లో ఆస్ట్రేలియాలో జరగనున్న అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శివశంకర్‌రెడ్డి ఎంపికైనట్లు పేర్కొన్నారు.

జాతరలో ఘర్షణ - కారు ధ్వంసం



పెనగలూరు, మే 23: మండలంలోని కాకర్ల వారిపల్లెలో బుధవారం రాత్రి ప్రారంభమైన దుర్గమ్మ జాతరలో ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలు కాగా, కారును ధ్వంసం చేశారు. పోలీసుల వివరాల మేరకు.. అమ్మవారి ఊరేగింపు జరుగుతున్న సమయంలో గ్రామోత్సవం సమీపానికి ఓ కారు రాగా.. కారులో ప్రయాణిస్తున్న వారు మనుషులు పక్కకు జరగాలనే ఉద్దేశ్యంతో పదే పదే బిగ్గరగా హారన్ కొట్టారు. ఈ విషయమై గ్రామస్తులకు కారులో ప్రయాణిస్తున్న వారి మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో మల్లికార్జున, చంద్ర, నరసింహులు, బాబు అనే వారు కారులో వెళ్తున్న ప్రకాష్, శివప్రసాద్, రంగనాథ్‌లపై దాడి చేశారు. ఈ ఘటనలో ప్రకాష్‌తో పాటు మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఈఎస్ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. జాతరకు కేవలం ఇద్దరు కానిస్టేబుళ్లను బందోబస్తుకు నియమించడంతో ఘర్షణ జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు.

ఫేజ్ జూనియర్ కళాశాలకు అనుమతి లేదు: ఆర్‌ఐఓ

కడప (ఎర్రముక్కపల్లె), మే 23 : ప్రొద్దుటూరులో గల ఫేజ్ సంస్థకు ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని ఆర్‌ఐఓ వెంకటసుబ్బయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇటువంటి గుర్తింపు లేని కళాశాలల్లో తమ పిల్లలను చేర్పించవద్దని, అలా చేర్పిస్తే ఆర్‌ఐఓ కార్యాలయం కానీ, ఇంటర్మీడియట్ విద్యా మండలి కానీ బాధ్యత వహించదన్నారు. అడ్మిషన్ నోటిఫికేషన్ కంటే ముందే ప్రవేశాలు చేస్తున్నట్లు, వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు, అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందితే ఆయా కళాశాలల గుర్తింపు రద్దుకు సిఫారసు చేస్తామన్నారు.

విజిలెన్స్ దాడులు.. రూ.60వేల జరిమానా



తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

కడప (క్రైం), మే 23 : కడప రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి షేక్ మసుంబాషా ఆదేశాల మేరకు గురువారం కడప విజిలెన్స్ అధికారులు విమ ఫుడ్ ప్రొడక్ట్స్, ఎస్‌కే ఎంటర్‌ప్రైజస్‌లలో తనిఖీలు చేపట్టారు. సరైన డిక్లరేషన్, తయారీ తేది లేక పోవడం, అపరిశుభ్ర పరిసరాలు ఉండడంతో కేసులు నమోదు చేసి రూ.60వేలు జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో కడప విజిలెన్స్ అధికారులు రెడ్డప్ప, పోలీసు అధికారి మురళీక్రిష్ణ, ఫారెస్టు రేంజర్ ఆఫీసరు బాలగంగాదర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టరు సునీల్ కుమార్, కడప కార్పొరేషన్ శానిటరీ ఇన్స్‌పెక్టరు పాల్గొన్నారు.

కువైత్‌లో అట్లూరు మండల వాసి మృతి



అట్లూరు, మే 23: అట్లూరు మండలం కామసముద్రం వాసి ఈటె అయ్యవారయ్య (38) గురువారం ఉదయం కువైత్‌లో గుండెపోటుతో మరణించినట్లు మృతుని బంధువులు తెలిపారు. ఇతనికి భార్య లక్షుమ్మ ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. అయ్యవారయ్య నాలుగేళ్లగా కువైత్‌కు పోతూ వస్తూ ఉండేవాడని అక్కడ బిల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. గురువారం ఉదయం భార్య లక్షుమ్మకు ఫోన్ చేసి మాట్లాడినట్లు బంధువులు తెలిపారు. తరువాత అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించినట్లు వారు తెలిపారు. కుటుంబ యజమాని మరణంతో గ్రామంలోని కుటుంబ సభ్యులు, బంధువులు శోక సముద్రంలో మునిగారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

సీకేదిన్నె, మే 23: చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి చెరువులో గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. చింతకొమ్మదిన్నె సీఐ శివశంకర్‌నాయక్ అందించిన వివరాల మేరకు దాదాపు 40 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి వారం, పది రోజుల క్రితం చెరువులో మృతిచెందినట్లు తెలిపారు. ఇతని కుడిచేతికి తెల్లని కడియం కూడా ఉందని, ఇతని మృతికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. గుర్తు తెలియని శవంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి




ముద్దనూరు మే23: మండల పరిధి మంగపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినట్లు ఎర్రగుంట్ల రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజారాంరెడ్డి తెలిపారు. మృతునికి 40 ఏళ్ల ఉంటాయన్నారు. టీషర్టు, షార్టు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు , ఆచూకీ తెలిసిన వారు ఎర్రగుంట్ల పోలీసులను సంప్రదించాలన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి



చిట్వేలి, మే 23: చిట్వేలి-గరుగుపల్లె రహదారిలోని సాయిబాబా ఆలయం వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. మైలపల్లె అరుంధతీవాడకు చెందిన కేతరాసుపల్లె చందు (18) ఇంటర్మీయట్ చదువుతున్నాడు. మైలపల్లె నుంచి చిట్వేలికి మామిడికాయల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను బైకులో వెళుతున్న చందు ఓవర్ టేక్ చేస్తుండగా అదుపుతప్పి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడ్డాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన లేదా ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, P.G, B.Tech., MBA, M.Tech. పాసయ్యేచాన్స్ కలదు. నగేష్ అకాడమి, కడప. సెల్ : 7569470023
Ajc-188574

అర్జంటుగా కావలెను
APSRTC రాజంపేట డిపో నందు బస్సులు వాషింగ్ చేయుటకు వాషింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, సంప్ర : 80080 81149
Ajc-188760

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్ : 90105 01122.
Ajc-188573

EDUCATION
విజయవాడలో B.P.T, B.Sc., MLT (ల్యాబ్ టెక్నీషియన్), DMLT, అనస్తీషియా, కార్డియాక్ కేర్, ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ టెక్నీషియన్ కోర్సులు. అర్హత : ఇంటర్. SC / ST / BC స్కాలర్ షిప్ / ఫ్రీ సీట్లు కలవు. సంప్ర : 79959 45835
AJB - 182326


బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 177000

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

అంత్యక్రియలు



అమ్మిరెడ్డి సంజీవరెడ్డి గారు
శ్రీ వరదా అగ్రిటెక్ ప్రై. లిమిటెడ్, ప్రొద్దుటూరు.
అధ్యక్షులు : శ్రీ షిర్డి సాయిబాబా సేవా సమితి, మైదుకూరు.
మంచితనానికి మారుపేరుగా నిలిచి, అందరిని ఆప్యాయంగా పలుకరించే
అమ్మిరెడ్డి సంజీవరెడ్డి గారు 23-05-24వ తేదీన ఆకస్మికంగా స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం.
కుటుంబ సభ్యులు
అంత్యక్రియలు : 24-05-24వ తేది శుక్రవారం మైదుకూరు మండలం ధాంఖాన్‌పల్లెలో మధ్యాహ్నం 3 గంటలకు జరుగును.

తవ్వుకో..నింపుకో..అమ్ముకో..సొమ్ముచేసుకో..

● పేట్రేగిపోతున్న ఇసుకాసురులు.. యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
● పొద్దుగూకితే ఇసుక ట్రాక్టర్ల పరుగులు ● పట్టించుకోని అధికారులు


గుర్రంపాడు గ్రామ పంచాయతీ పెన్నానదిలో ఇసుక ను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు

చెన్నూరు, మే 23 :ఇసుకాసురులు.. రెచ్చిపోతున్నారు.. పొద్దుకూకితే చాలు వేగం పెంచుతున్నారు.. అడిగేవారు లేకపోవడంతో 'తవ్వుకో... నింపుకో.. తోలుకో.. సొమ్ముచేసుకో..' అన్నట్టుంది వీరి తీరు. వివరాలు ఇవీ... మండలంలోని గుర్రంపాడులో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు ఆ వైపు దృష్టి సారించకపోవడంతో చీకటి పడిందంటే హైవేపై ట్రాక్టరు పరుగులు తీస్తున్నాయి. కడప నగరానికి చక్కటి దారి ఉండడంతో ఇసుక రవాణా విపరీతంగా సాగుతుంది. ఒకటి.. రెండు కాదు.. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఈ ప్రాంతం నుంచి ఏ మాత్రం భయం బెదురు లేకుండా ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నాయి. మండలంలో పోలీసులు ఉన్నా ఆ గ్రామ పంచాయతీలపై దృష్టి సారించకపోవడంతో అక్రమ రవాణా ఇష్టానుసారంగా సాగుతోంది. దాదాపు రెండు నెలలుగా ఇదే తంతు సాగడంతో ట్రాక్టర్లు ఉన్న వారంతా ఇప్పటికే వేలాది రూపాయలు సొమ్ము చేసుకున్నారు. పైగా మండలంలో అది శివారు గ్రామం కావడం, అక్కడ కొందరు స్థానికుల అండదండలు ఉండడంతో అక్రమ రావాణాకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో వెళుతుండటంతో ప్రమాదాలు జరుగుతాయేమోనని గ్రామస్థులు భయపడుతున్నారు. ఎన్నికల కోడ్ అమలు కావడం, అటు పోలీసు ఎవరూ కన్నెత్తి చూడకపోవడంతో ఇసుక ట్రాక్టర్ల యజమానులకు వరంగా మారింది. పెన్నానదిలో తాగునీటి పథకాలు ఉన్నా, దగ్గరలో కడప నగరానికి వెళ్లే పంప్ స్కీంలు ఉన్నా ఇవేవీ ఇసుక అక్రమ రవాణాదారులకు పట్టడంలేదు. తవ్వుకోవడం, నింపుకోవడం, తరలించడం, సొమ్ము చేసుకోవడం.. ఇదీ వారి దినచర్య. రెండు నెలలుగా ఈ తంతు సాగుతున్నా ఇటీవల ఒక్క ట్రాక్టరును పట్టుకుని రూ.10వేలు జరిమానా విధించి మమ అని చేతులు దులిపేసుకున్నారని ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ సమీపంలో నీటి పథకాలు ఉన్నచోట ఇసుక క్రమ రవాణా జరిగితే భవిష్యత్తులో ము ప్పు వాటిల్లుతుందంటున్నారు అయినా రాత్రి 6 నుంచి ఉదయం 6 వరకు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుక రవాణా సాగిస్తున్నారు. అధికారులు సైతం ఇవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. పైగా ఒకవేళ ట్రాక్టరును పట్టుకోవాలని ప్రయత్నించినా పై నుంచి ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ల ఉండడం ఒక కారణమని చెబుతున్నారు. నదీ గర్భమంతా ఎక్కడ చూసినా గుంతలమయంగా మారింది. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసులు దృష్టి పారించాల్సిన అవసరం ఎతైనా ఉంది. ఇటీవల బలసింగాయపల్లె గ్రామ పంచాయతీలో గుడి నిర్మాణానికి ఇసుక తరలిస్తే పట్టుకున్న రెవెన్యూ సిబ్బంది గుర్రంపాడు పంచాయతీ విషయంలో ఏమైనా నిద్రపోతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిత్యం రెవెన్యూ సిబ్బంది ఆ ప్రాంతలో గ్రామ నౌకర్లు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ఉన్నా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. జిల్లాస్థాయి అధికారులు అక్రమ రవాణాను అరికట్టాలని కోరుతున్నారు. గతంలో ఇసుక క్వారీలపై కాంట్రాక్టులు ఉన్నప్పుడు పిడికెడు ఇసుక బయటికి రావాలన్నా అడ్డుకునేఅధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే పోలీసు, రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు పెండింగు బిల్లులు చెల్లించాలి: టీడీపీ


విలేకరులతో మాట్లాడుతున్న డాక్టర్ జిలాన్

కడప (ఎర్రముక్కపల్లె), మే 23 : ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు పెండింగు బిల్లులు చెల్లించాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు జిలాన్ డిమాండ్ చేశారు. గురువారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అమలుతో పేదల పెన్నిధిగా ఉండాల్సిన ప్రభుత్వం పేదల పట్ల భస్మాసుర హస్తంగా తయారవడం సిగ్గుచేటన్నారు. లక్షల కోట్లు ప్రజా సంక్షేమానికి వెచ్చించామని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం పదిహేను వందల కోట్లు పేద ప్రజల ప్రాణాలకు సంబంధించిన పెండింగు బిల్లులు ఎందుకు చెల్లించలేకపోయిందని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు జిలానీ, నంద్యాల గోపాల్, చంద్రమౌళి, శ్రీనివాసరాజు, శంకం రెడ్డి, ఇలియాస్. అఫ్రోజ్, మొయినుద్దీన్, మహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేయాలి

కడప (సెవెన్‌రోడ్స్), మే 23 : ప్రకృతి విధానంలో వ్యవసాయం చేసేందుకు అవగాహన కల్పించే సిబ్బందికి 16 నెలల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా విజ్ఞప్తి చేశారు. గురువారం హెచిమన్ భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి లింగన్న సమక్షంలో విలేకరులతో మాట్లాడారు.

బంగారు గొలుసు చోరీ కేసులో దొంగ అరెస్టు

● 27 గ్రాముల బంగారు స్వాధీనం ● చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి


స్వాధీనం చేసుకున్న బంగారు, నిందితుడిని చూపుతున్న నరసింహారెడ్డి

కడప (క్రైం), మే 23 : చిన్నచౌకు పోలీసుస్టేషన్ పరిధిలోని ముత్తరాసుపల్లెలో మహిళ మెడలో నుంచి లాక్కుని పోయిన గొలుసు దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసి సుమారు 27 గ్రాముల బంగారు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌకు సీఐ నరసింహారెడ్డి తెలిపారు. కడప సిటీ, లక్ష్మీనగర్, రాజీవ్‌గృహకల్ప వద్ద నివసించే ముద్దాయి నల్లపు అంజిని అరెస్టు చేసి చోరీకి గురైన బంగారు సరుడు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కడప డీఎస్పీ ఆదేశాల మేరకు ముద్దాయిని కడప సిటీ దేవునికడప వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.లక్షా 50వేలు విలువ చేసే 27 గ్రాముల బంగారు సరుడును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగను అరెస్టు చేయడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టరు నరసింహారెడ్డి, సబ్‌ఇన్స్‌పెక్టరు మహ్మద్‌రఫి, రవికుమార్, చిన్నచౌకు పోలీసుస్టేషన్ సిబ్బంది, హెడ్‌కానిస్టేబుళ్ల పీరుసాబ్, శివకుమార్, కానిస్టేబుళ్లను డీఎస్పీ షరీఫ్ ప్రశంసించి రివార్డుల కోసం సిఫార్సు చేయనున్నట్లు వివరించారు.



బీసీజీ వ్యాక్సినేషన్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

పెండ్లిమర్రి, మే 23: మండలంలోని నందిమండలం సచివాలయం-1లో జరుగుతున్న బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం డీఎంహెచ్‌ఓ నాగరాజు తనిఖీ చేశారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ టీబీ వ్యాధి రాకుండా ముందస్తుగా టీబీ వ్యాక్సిన్ 18 సంవత్సరాలు పైబడిన వారందరితో పాటు టీబీ వచ్చి నయమైన వారికి వేయడం జరుగుతుందన్నారు. 18ఏళ్ల లోపు ఉన్న వారికి, గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు, టీబీ మందులు వాడే వారు, దీర్ఘకాలిక వ్యాధుల వారికి, హెచ్‌ఐవీ ఉన్న వారికి వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి, ఖాజామొహిద్దీన్, కేఎస్ ప్రసాద్, రామప్రతాప్, శిరీష, రేవతి, సారిక, సుబ్బలక్ష్మి, స్రవంతి పాల్గొన్నారు.



సెంట్రల్ బోలేవార్డు సుందరీకరణకు తోడ్పడాలి

పులివెందుల టౌన్, మే 23: పట్టణ ప్రజలు, వ్యా పారులు సెంట్రల్ బోలేవార్డు సుందరీకరణకు తో డ్పడాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అ న్నారు. గురువారం ఆయ న స్థానిక మున్సిపల్ కా ర్యాలయంలో ట్రాఫిక్ సీఐ, డిపో మేనేజర్, ఏపీఎస్ ఆర్టీసీ, ఎమ్‌ఈ, టీపీఓ, డీఈఈ, ఎస్‌ఐతో సమావేశం నిర్వహించారు. తాత్కాలిక ఆక్రమణల తొలగింపు, వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణపై చర్చించారు. పూలంగళ్ల సర్కిల్ నుంచి వైఎస్సార్ జంక్షన్ వరకు వన్‌వే మాత్రమే అన్నారు. దాన్ని ఈనెల 2వ తేదీ నుంచి అమలు చేస్తారన్నారు. వైఎస్సార్ జంక్షన్ నుంచి సెంట్రల్ బోలేవార్డు మీదుగా పూలంగళ్ల వరకు ఏ వాహనాలకు అనుమతి లేదన్నారు.

ఫుట్‌పాత్‌పై ఉన్న తాత్కాలిక ఆక్రమణలను ముందుకు వచ్చిన షేడ్స్‌ను యజమానులే స్వచ్ఛందగా తొలగించాలన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలన్నారు. వ్యాపారులు ఏదైనా వాణిజ్య సరుకు రవాణా వాహనాల నుంచి అన్‌లోడింగ్‌ను రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు చేసుకోవాలన్నారు. ఆక్రమణల తొలగింపు, వాహనాల పార్కింగ్ క్రమబద్ధీకరణ కోసం సచివాలయ సిబ్బంది మరియు పోలీసు బృందాలు ఏర్పాటు చేశారన్నారు.

సూర్యప్రభపై విహరించిన లక్ష్మీనరసింహుడు



పెండ్లిమర్రి: వెయ్యినూతులకోనలో సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న లక్ష్మీనరసింహ స్వామి.. కడప: కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెండ్లిమర్రి, మే 23: జిల్లాలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన వెయ్యినూతుల కోనలో వెలసిన లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సూర్యప్రభ వాహనంపై నృసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు వేదపండితులు ఊంజల్ సేవను నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. వచ్చిన భక్తుల కోసం ఆలయ ధర్మకర్త నృత్య కళాకారులచే అన్నమయ్య గీతాలాపన, నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. శుక్రవారం స్వామి,అమ్మవార్ల కల్యాణం, చక్రస్నానం ఉంటాయని ఆలయ ధర్మకర్త హరిచంద్ర ప్రసాద్ తెలిపారు.

కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

కడప (కల్చరల్), మే 23: కడప-రాజంపేట రోడ్డు మార్గం జెఎంజే కళాశాల వద్ద వెలసిన పెంచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం లక్ష్మీనరసింహస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. కమ్మ సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డపనేని చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు.

కవులు, కళాకారులకు మన జిల్లా నెలవు

● పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో అన్నమాచార్య జయంతి

కడప(కలెక్టరేట్), మే 23: కవులు, కళాకారులకు మన జిల్లా నెలవు అని జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగమునిరెడ్డి, రామ్మూర్తి నాయుడు కొనియాడారు. గురువారం పాత కలెక్టరేట్ వద్ద గల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య పాడిన కీర్తనలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ఆయన మన జిల్లాలో జన్మించడం మన అదృష్టమన్నారు. ఆర్కే రాయల్ అబ్దుల్ కరీముల్లా, పి.శ్రీనివాసులు, కోశాధికారి నూనే నాగేష్, ఆకేపాటి సుబ్బరాయుడు, శ్రీనివాసులు, గోపాలరెడ్డి, నాగబాలసుబ్రమణ్యం, నారాయణ, బాష, శంకరయ్య, పాల్గొన్నారు.

వేడుకగా మొలకల పున్నమి

సింహాద్రిపురం, మే 23: మండల కేంద్రమైన సింహాద్రిపురంలో గురువారం మొలకల పున్నమి వేడుకగా నిర్వహించారు. బాలికలు, మహిళలు ఇరవై రోజుల క్రితం ఇంటింటికి వెళ్లి ధాన్యం సేకరించారు. వీటిని కుండీలలో వేసి ప్రతిరోజు నీళ్లు పోసి పూజలు చే శారు. మొలకొచ్చిన కుండీలను పున్నమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో తలలపై ఉంచుకొని భాజా భజంత్రీలతో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఊరిలోని గ్రామ దేవతలు, ఆలయాల్లోని అందరు దేవుళ్లను దర్శించి వారికి కాయ, కర్పూరం సమర్పించారు. ఈ యేడాది సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు.

బుద్ధుడి ప్రింటింగ్ పోస్టు కార్డు ఆవిష్కరణ

కడప (మారుతీనగర్), మే 23: వైశాఖ బుద్ధ పూర్ణిమ సందర్భంగా గురువారం వన్ టౌన్ సమీపంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్ జి.రాజేష్ చేతులమీదుగా బుద్ధుడి ప్రింటింగ్ పోస్టు కార్డును ఆవిష్కరించారు. ఇందులో అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని అడపూరులో గల బుద్ధ స్థూపాలపై పిక్చర్ పోస్టుకార్డు కార్యక్రమం నిర్వహించారు.

మూడోరోజు కన్నులపండువగా బ్రహ్మోత్సవాలు


శేష వాహనం పైఊరేగుతున్న మోక్షనారాయణ స్వామి

కమలాపురం రూరల్, మే 23: రామాపురం మోక్ష నారాయణస్వామి ఆలయంలో మూడోరోజు కల్యాణం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి మాడవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే మోక్షనారాయణస్వామి శేష వాహనంపై ఊరేగించారు. శ్రీవల్లి దేవసేన సుబ్రమణ్యేశ్వర స్వామి శేష వాహనంపై ఊరేగించారు.

సీపీఆర్ ఆవశ్యకతపై అంబులెన్స్ డ్రైవర్లకు శిక్షణ

కడప (సెవెన్‌రోడ్స్), మే 23: కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల సంయుక్తంగా గురువారం కడపలోని అనస్థీషియాలజీ విభాగం ఆధ్వర్యంలో సీపీఆర్ ఆవశ్యకతపై శిక్షణ నిర్వహించారు. కడపకు చెందిన 30 మంది అంబులెన్స్ డ్రైవర్లకు ఈ శిక్షణ ఇచ్చారు. డాక్టర్ బీవీ వరసుబ్రమణ్యం, డాక్టర్ శేషం సోను, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్ రిజ్వాన్ పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం అనంతరం అంబులెన్స్ డ్రైవర్లు ఈ శిక్షణతో కార్డియోపల్మనరీ అరెస్ట్ బాధితుల ప్రాణాలు బహిరంగ ప్రదేశాల్లో ఎదురైతే వారి ప్రాణాలను కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

పాలిటెక్నికల్ విద్యార్థులకు ఉద్యోగాలు

సింహాద్రిపురం, మే 23: మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్ అచీవర్స్ డే కార్యక్రమంలో భాగంగా 16 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ప్రిన్సిపాల్ కె.తాతాజి తెలిపారు. ఈసీఈ విభాగంలో ఏడుగురు, ఈఈఈ విభాగంలో నలుగురు, సీఎంఈ విభాగంలో ఐదుగురు ఎంపిక కాగా గురువారం వారికి నియామకపత్రాలు అందించామన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

రెండు వ్యవసాయ మోటార్లు చోరీ

చెన్నూరు, మే 23 : రామనపల్లె పొలాల్లో రెండు వ్యవసాయ మోటార్లు గురువారం చోరీకి గురయ్యాయి. పొలం యజమాని తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న) బుధవారం రెండు మోటార్లను బిగించేందుకు పొలం వద్దకు తీసుకువచ్చాడు. అప్పటికే చీకటిగా ఉండడంతో రెండు మోటార్లను పొలం వద్దనే ఉంచి గురువారం ఉదయం మెకానిక్‌ను పిలుచుకుని వెళ్లి చూడగా మోటార్లు దొంగలించారని తెలుసుకుని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ఎన్నికల కౌంటింగ్‌పై అవగాహన

సీకేదిన్నె, మే 23: ఎన్నికల కౌంటింగ్‌పై చింతకొమ్మదిన్నె సీఐ బలిజపల్లె, నాయనోరుపల్లె గ్రామాల్లో ప్రజలకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. జూన్ 4న ఎన్నిక ల కౌంటింగ్ సందర్భంగా గురువారం ప్రజలను ఆయా గ్రామాల్లో సమావేశపరచి కౌంటింగ్ సమయంలో ఏ విధంగా ప్రవర్తించాలో ప్రజలకు వివరించారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

నిత్యావసరాల అందజేత

కడప(నాగరాజుపేట), మే 23 : కడప నగర పరిధిలోని ఎన్జీవో కాలనీలో గల సరస్వ తి జూనియర్ కాలేజీ పక్కన ఉన్న బాసట స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాసట చిల్డ్రన్స్ హోంకు కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం తరపున రూ.25 వేలు విలువ చేసే నెలసరి నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఇంజనీరు ఎస్.రమణ మాట్లాడుతూ సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు.



సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు: నం.1)మెసర్స్ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర ఐరన్ మార్ట్, డి. నెం.1/441-12, రాజీవ్ మార్గ్, ఆర్.ఎస్.రోడ్, కడప-516 002 నం.2) శ్రీపి.రామకృష్ణ, తండ్రి పి. నారాయణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జివో కాలనీ, కడప-516 002 నం.3) శ్రీ పి. మహేష్, తండ్రి పి. రామకృష్ణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జివో కాలనీ, కడప-516 002 నం.4) శ్రీ పి. భార్గవ్, తండ్రి పి. రామకృష్ణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జివో కాలనీ, కడప-516 002 నం.5) మెసర్స్ ఆర్.కె. మినరల్స్, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జివో కాలనీ, కడప-516 002 నం.6) శ్రీమతి సత్యవతి, భర్త పి. రామకృష్ణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జివో కాలనీ, కడప-516 002 వారి నుండి 20.05.2024 నుండి చార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 19.05.2024 నాటికి మొత్తము రూ.3,22,80,158/- (రూపాయలు మూడు కోట్ల ఇరవై రెండు లక్షల ఎనభై వేల ఒక వంద యాభై ఎనిమిది మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్-ఎ :(శ్రీ పి.రామకృష్ణ తండ్రి పి.నారాయణకు చెందిన ఆస్తి)
సర్వే నం.91/1, 75/2లో 200 4/9 చ.గజాలు, ప్లాట్ నం.585, కడప, జయానగర్ కాలనీ, చిన్నచౌక్ గ్రామ క్షేత్రాలు, కడప మండలం, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప జిల్లాలోని ప్లాట్ నం.585లోని డి.నం.42/609-34 కలిగిన నివాసిత భవనం. కొలతలు: తూర్పు నుండి పశ్చిమం 22 అడుగులు లేదా 6.70 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 82 అడుగులు లేదా 25.01 మీటర్లు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.586 సైట్, పశ్చిమం: అదే ప్లాట్‌లోని పి.వెంకట సుబ్బయ్య సైట్, ఉత్తరం: రోడ్, దక్షిణం: సరస్వతి విద్యాలయం బాలికల కళాశాల.

రిజర్వు ధర: రూ. 1,30,00,000/-
(రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు మాత్రమే)

షెడ్యూల్-బి: (శ్రీ పి.రామకృష్ణ తండ్రి పి.నారాయణకు చెందిన ఆస్తి)
కడప జిల్లా, కడప రూరల్ సబ్ జిల్లా, కడప మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, నం.79 కలిగిన ఖాళీ ప్లాట్, విస్తీర్ణం ఎ.0.06 సెంట్లు 50 చ.లింకులు, ఖాళీ ప్లాట్ నం.80 విస్తీర్ణం ఎ.0.94 సెంట్లు 800 చ.లింకులు మరియు ఖాళీ ప్లాట్ నం.C విస్తీర్ణం ఎ.0.09 సెంట్లు 570 చ.లింకులు (మొత్తం ఎ.0.20 సెంట్లు, 420 చ.లింకులు, ప్లాట్ నంబర్లు 79, 80 & C కలిగినవి), ఎ.4.66 సెంట్ల మొత్తంలో మరియు ఎ.5.18 సెంట్ల మొత్తంలో S.D.No 10 లోని రామరాజుపల్లి గ్రామ క్షేత్రాలలోని ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల భూమి, పశ్చిమం: నంబర్లు 78 మరియు 81 కలిగిన ఖాళీ ప్లాట్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: రోడ్. ప్లాట్ నం.79 కలిగిన స్థలం కొలతలు: తూర్పు-పశ్చిమం: ఉత్తరం వైపున 67 లింకులు లేదా 13.48 మీటర్లు, తూర్పు-పశ్చిమం: దక్షిణం వైపున 54 లింకులు లేదా 10.86 మీటర్లు, ఉత్తరం-దక్షిణం రెండు వైపులా: 100 లింకులు లేదా 20.12 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: ఎ.0.06 సెంట్లు 50 చ.లింకులు లేదా 2,635.56 చ.అ.లు. ప్లాట్ నం.80 కలిగిన స్థలం కొలతలు: తూర్పు-పశ్చిమం; ఉత్తరం వైపున 54 లింకులు లేదా 10.86 మీటర్లు, తూర్పు- పశ్చిమం: దక్షిణం వైపున 42 లింకులు లేదా 8.45 మీటర్లు, ఉత్తరం-దక్షిణం రెండు వైపులా: 100 లింకులు లేదా 20.12 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: ఎ.0.04 సెంట్లు 800 చ.లింకులు లేదా 2,090.97 చ.అ.లు. ప్లాట్ నం. C కలిగిన స్థలం కొలతలు: తూర్పు-పశ్చిమం: ఉత్తరం వైపున 30 లింకులు లేదా 6.03 మీటర్లు, తూర్పు-పశ్చిమం: దక్షిణం వైపున 58 లింకులు లేదా 11.66 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: తూర్పు వైపున 235 లింకులు లేదా 47.28 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: పశ్చిమం వైపున 200 లింకులు లేదా 40.24 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: ఎ.0.09 సెంట్లు 570 చ.లింకులు లేదా 4,168.89 చ.అ.లు మొత్తం చదరపు గజాలు 988.328.

రిజర్వు ధర: రూ. 85,00,000/-
(రూపాయలు ఎనభై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-సి: (శ్రీ పి.రామకృష్ణ తండ్రి పి.నారాయణకు చెందిన ఆస్తి)
కడప జిల్లా, కడప రూరల్ సబ్ జిల్లా, ప్రస్తుత కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, రామరాజు పల్లె గ్రామం, సబ్ డివిజన్, ఎస్.డి. నెం.10/1 తర్వాత ఎస్.డి. నెం. 10లో కలిగిన ఎకరాలు 0.05 సెంట్లు లేదా 242 చ.గ విస్తీర్ణం. కొలతలు : తూర్పు - పశ్చిమం రెండువైపులా: 25 లింకులు లేదా 5.03 మీటర్లు, ఉత్తరం - దక్షిణం రెండువైపులా: 200 లింకులు లేదా 40.24 మీటర్లు. సరిహద్దులు తూర్పు: విస్తీర్ణం ఎకరాలు 0.05 సెంట్లలోని అదే ప్లాట్‌లో పి.భార్గవ్‌కు విక్రయదారుద్వారా అమ్మిన భూమి. పశ్చిమం : ప్లాట్ నెం. 100 మరియు 101లో భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం:రోడ్డు

రిజర్వు ధర: రూ. 18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

షెడ్యూల్-డి : (శ్రీ పి. భార్గవ్, తండ్రి పి.రామకృష్ణకు చెందిన ఆస్తి)
కడప జిల్లా, కడప రూరల్ సబ్ జిల్లా, ప్రస్తుత కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, రామరాజు పల్లె గ్రామం, సబ్ డివిజన్, ఎస్.డి. నెం.10/1 తర్వాత ఎస్.డి. నెం. 10లో కలిగిన ఎకరాలు 0.05 సెంట్లు లేదా 242 చ.గ విస్తీర్ణం. కొలతలు : తూర్పు - పశ్చిమం రెండువైపులా: 25 లింకులు లేదా 5.03 మీటర్లు, ఉత్తరం - దక్షిణం రెండువైపులా: 200 లింకులు లేదా 40.24 మీటర్లు. సరిహద్దులు తూర్పు: విస్తీర్ణం ఎకరాలు 0.05 సెంట్లు 300 చదరపు లింకులు అదే ప్లాట్‌లో పి.మహేష్‌కు విక్రయదారుద్వారా అమ్మిన భూమి. పశ్చిమం : విస్తీర్ణం ఎకరాలు 0.05 సెంట్లు అదే ప్లాట్‌లో పి.రామకృష్ణకు విక్రయదారుద్వారా అమ్మిన భూమి. ఉత్తరం: రోడ్డు, దక్షిణం:రోడ్డు

రిజర్వు ధర: రూ. 18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

షెడ్యూల్-ఇ : (శ్రీ పి.మహేష్, తండ్రి పి.రామకృష్ణకు చెందిన ఆస్తి)
కడప జిల్లా, కడప రూరల్ సబ్ జిల్లా, ప్రస్తుత కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో, రామరాజు పల్లె గ్రామం, సబ్ డివిజన్, ఎస్.డి. నెం.10/1 తర్వాత ఎస్.డి. నెం. 10లో కలిగిన ఎకరాలు 0.15 సెంట్లు 300 చ.లింకులు మొత్తంలో తూర్పు వైపున గల ఎకరాలు: 0.05 సెంట్లు, 300 చ.లింకులు (లేదా 256.52చ.గ విస్తీర్ణం) కొలతలు : తూర్పు - పశ్చిమం రెండువైపులా: 18 లింకులు లేదా 3.62 మీటర్లు, ఉత్తరం - దక్షిణం రెండువైపులా: 200 లింకులు లేదా 40.24 మీటర్లు. సరిహద్దులు తూర్పు: ఇతరుల భూమి, పశ్చిమం : విస్తీర్ణం ఎకరాలు 0.05 సెంట్లు అదే ప్లాట్‌లో పి.భార్గవ్‌కు విక్రయదారుద్వారా అమ్మిన భూమి. ఉత్తరం: రోడ్డు, దక్షిణం:రోడ్డు

రిజర్వు ధర: రూ.18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

ఈ-వేలం వివరాలు	
రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
14-06-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, కడప శాఖ, డోర్ నం.20/979, కోఆపరేటివ్ కాలనీ ఎస్‌బిఐ సమీపాన, కడప-516001, టెలిఫోన్ నం.08562-246303, సెల్ నం.9347078105

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, కడప శాఖ, డోర్ నం.20/979,కోఆపరేటివ్ కాలనీ ఎస్‌బిఐ సమీపాన, కడప-516001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08562-246303, సెల్ నం.9347078105లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 22.05.2024 | అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001.CIN-L65110TN1904PLC001287.
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

అడ్డుకట్టేయలేని ఇసుక అక్రమ రవాణా

యథేచ్ఛగా అక్రమ దందా ● పెన్నానదిలో ఇసుక గుంతలు



పెన్నానదిలోకి ట్రాక్టరు వెళుతున్న దృశ్యం



రాత్రి పెన్నానది వంతెన పక్కన తరలిపోతున్న ఇసుక ట్రాక్టర్లు

జమ్మలమడుగు, మే 23: నియోజకవర్గంలోని పెన్నానది పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణాకు అధికారులుసైతం అడ్డుకట్టేయలేకున్నారని విమర్శలున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో అక్రమ ఇసుక రవాణాదారుల దందా అధికమైంది. పెన్నానది వంతెన పక్కన ముద్దనూరు రోడ్డులో అక్రమ ఇసుక రవాణాదారులు పెన్నానదిలో దారులు ఏర్పాటు చేసుకున్నారు. చీకటి పడగానే ఇసుక ట్రాక్టర్లు పెన్నానదిలో వాలుతున్నాయి. అక్కడ ఎక్స్‌కవేటర్లతో ఇసుక ట్రాక్టర్లను నింపుతున్నా అడిగేవారు లేరని స్థానికులు వాపోతున్నారు. కొందరు బహిరంగంగా పగలే ఇసుక అక్రమ రవాణా జోరుగా తరలిస్తున్నారు. అందులో పొన్నతోట దారి గూడుమస్తాన్‌వలి దర్గా సమీపాన, మోరగుడిలోని టీచర్స్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, అంబవరం, గూడెం చెరువు, కన్నెలూరు, గొరిగెనూరు, పి.సుగుమంచిపల్లె, మైలవరం మండలం దొమ్మరనంద్యాల ఇసుక అక్రమ రవాణాకు నిలయంగా మారింది. అక్రమ రవాణాదారులకు పెన్నానదిలోని ఇసుక కాసులు కురిపిస్తోంది. ఐదేళ్లగా అక్రమ ఇసుక రవాణా చేసినవారంతా ఆర్థికంగా బాగా బలపడినట్లు కొందరు వారే ఆయా ప్రాంతాల్లో రాజకీయ నేతలుగా ఉన్నారని తెలుస్తోంది. మరికొందరు ఏకంగా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుపడకుండా వారిదారి వారు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఏకంగా జమ్మలమడుగులో ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా రవాణా అవుతున్నా అధికారులు అడిగే దిక్కులేదని, దీంతో అక్రమ ఇసుక రవాణాదారుల ఆట జోరుగా సాగుతోందని ప్రజలు వాపోతున్నారు. రెండు నెలల నుంచి వర్షాభావ పరిస్థితులతో పెన్నానదిలో మంచినీటి బోర్లకు నీరు అడుగంటి ఎక్కక సరఫరాలో తేడాలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అక్రమ రవాణాదారులపై ఒక్క అధికారి చర్యలు తీసుకోవడంలేదంటే దాని అర్థం ఏమిటో ఇట్టే తెలిసిపోతోందని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. ఇలాంటి దుస్థితి ఎప్పుడు లేదని పెన్నానదిలో ఇసుక గుంతలు ఏర్పడి ఇసుక ఖాళీ అయిన అక్రమ రవాణా దారులు ఇంకా ఆశతో అధికంగా రవాణా చేస్తున్నారని విమర్శలున్నాయి. ఇప్పటికైనా జమ్మలమడుగు ముద్దనూరు దారిలో పెన్నానది పక్కన ఇసుక తవ్వకాలు జరుగుతున్నా, వంతెన కింది నుంచి జోరుగా తరలిపోతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. పెన్నానది వంతెన పిల్లర్స్ ఇప్పటికే దెబ్బతిన్నాయని, ఈ సారి భారీగా వర్షాలు కురిసి పెన్నానదికి వరదనీరు వస్తే మళ్లీ పిల్లర్స్ కుంగి దారి సమస్య ఏర్పడుతోందని అధికారులు ఇప్పటికైనా మత్తునిద్ర మేల్కొని చర్యలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బుద్ధ జయంతి వేడుకలు



బుద్ధుని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దళిత నేతలు

పోరుమామిళ్ల, మే 23: మానవతామూర్తి తొలి సామాజిక విప్లవ కారుడు మహనీయుడు బుద్ధుని 2568వ జయంతి వేడుకలను అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించారు. గురువారం బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రామసుబ్బయ్య దళిత నేతలు ఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్యంలోనే బాణం దెబ్బకు విలవిలలాడిన హంసకు కట్టుకట్టి, కాపాడినవాడిదే పక్షి అని నిరూపించిన బుద్ధుని సేవలు మరువ లేనివన్నారు. బాల్యం నుంచే రెండు రాజ్యాల మధ్య నదీ జలాల వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించి మానవకల్యాణానికి నడుంబిగించారన్నారు. పెంచిన తల్లి గౌతమి పేరునే తన పేరుగా చేసుకుని మహాజ్ఞాని బుద్ధుడు బోధించిన జ్ఞానం పొందిన బోధి వృక్షం గుర్తుకు వచ్చేలా పేరు స్థిరపడిన వారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అజయ్‌బాబు, రాజమ్మ, శాంతకుమారి, బండి జకరయ్య, ఓబయ్య, భాస్కర్‌రెడ్డి, చెన్నరాయుడు, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

'సీఎస్ రాజీనామా చేయాలి'



మాట్లాడుతున్న సుంకర వేణుగోపాల్

ప్రొద్దుటూరు టౌన్, మే 23: ఎన్నికల రోజు జరిగిన దాడులు, దౌర్జన్యాలకు బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి రాజీనామా చేయాలని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకరవేణుగోపాల్ డిమాండ్ చేశారు. బీసీసెల్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఎమ్మెల్యేలు కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయించారని ఎమ్మెల్యేలే స్వయంగా ఈవీఎం మిషన్లను ధ్వంసం చేశారని విమర్శించారు. తాడిపత్రి, తిరుపతి, అనంతపురం, కడప ప్రాంతాల్లో టీడీపీ కార్యకర్తలను బెదిరించి కొట్టారని వైసీపీ నేతలపైన కానీ, కార్యకర్తలకుపైన కానీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు సజావుగా జరగాలంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు సుబ్బరాజు, మారుతీయాదవ్, రామక్రిష్ణ, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

On instructions from my client M/s Shriram Finance Ltd., Badvel Branch, rep. by its Manager, the public is nodified as follows :

Sri Mutte Subbaiah S/o Markaiah, R/o Gangaiapalli Village, Kalasapadu Mandal, Eguva Ramapuram Post, Kadapa District has applied for loan to our firm and after going through documents of her right over the below mentioned property, my client-firm decided to grant loan to her. If anybody has got any righ/possession and title over the property or if any litigation is pending in any Court of Law, it shall be brought to the notice of my client, with documentary proof, within A Week from the date of this notice, failing which my client will disburse the loan amount. Any objections received after five days they will not be taken into account.

Description of Property : Kadapa District, Badvel Sub-District, Kalasapadu Mandal, Eguvaramapuram Panchayat, Gangaiahpalli Village fields, Survey No. 109/2 Ac. 0.41 cents or 0.165 Hectors out of Ac. 2.35 cents. **Boundaries :** East - Porumamilla-Giddalur Road, West - Land of Modala Lakshmaiah, North - Land of Pasupuleti Peeru Saheb, South - Land of Bathula Singariah **Boundaries as per Registered Sale Deed Dated 02-07-2007 :** East - Rastha, West - Land of Modala Lakshmaiah, North - Land of Pasupuleti Saheb, South - Land of Bathula Singariah

P.RAJESWARA RAO
ADVOCATE, BADVEL.

అమ్మవారిశాలలో నేటి నుంచి ప్రవచనాలు

ప్రొద్దుటూరు టౌన్, మే 23: వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో 24, 25, 26 తేదీల్లో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామమోహన్‌రావు తెలిపారు. ఆచార్య సాజీ కమలాకర్‌శర్మ ఆధ్వర్యంలో రోజూ సాయంత్రం ఆరు గంటలకు ప్రవచనాలు ఉంటాయన్నారు. నిత్య జీవితంతో శక్తితత్వం-ఉపాసన, శ్రీమద్‌భాగవతము- నిత్యజీవన సందేశం, మన దైవస్వరూపాల్లో శాస్త్రీయ అవగాహన అన్న అంశాలపై ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



కాశినాయన ఆలయంలో అన్నదానం

కొండాపురం, మే 23: చౌటిపల్లెలో వెలసిన కాశిరెడ్డినాయన ఆలయంలో గురువారం అన్నదానం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఆలయంలో గణపతి, అన్నపూర్ణ దేవి, కాశిరెడ్డినాయన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

వేపచెట్టుకు నిప్పు

ముద్దనూరు మే23: స్థానిక పులివెందుల రోడ్డు పాత సినిమాహాలు సందు పక్కన ఓ ఇంటి ముందున్న చెట్టుకు బుధవారం ఇంటి యజమాని నిప్పు పెట్టారు. స్థానికుల సమాచారం మేరకు వివరాల్లోకెళితే..

ఇంటి ముందు దాదాపు 60 ఏళ్ల వేపచెట్టు ఉంది. అది కూలిపోయే ప్రమాదం ఉందని చెట్టును కొట్టేందుకు అనుమతి ఇవ్వాలని ఇంటి యజమాని కొద్ది నెలల కిందట ఆర్‌అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే వారు అనుమతి ఇవ్వక పోవ డంతో చెట్టుతొర్రలో పెట్రోల్ పోసి నిప్పంటించారు. భారీగా మంటలు రావడం చెట్టు తొర్ర కాలిపోతోందని దారినపోయె వారు మంటలను ఆర్పారు.

వైభవంగా అగస్త్యేశ్వరస్వామి రథోత్సవం



అగస్త్యేశ్వరస్వామి రథోత్సవం

ప్రొద్దుటూరు టౌన్, మే 23: అగస్త్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం వైభజంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున అగస్త్య మహాముని ప్రతిష్ఠించిన శివలింగానికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పూజలు అనంతరం గంగా, రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామిని సుందరంగా అలంకరించి రథంపై ఆశీనులను చేశారు. భక్తుల శివనామస్మరణలతో, పురవీధుల్లో రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. దారి పొడవునా భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కుకున్నారు. చెక్కభజన, మహిళల కోలాటం, మంగళ వాయిద్యాలతో స్వామివారి రథోత్సవం ఘనంగా సాగింది. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం, వెదుర్లబజార్, గౌరమ్మకట్టవీధి, కొవ్వూరు గ్యారేజీ, అమ్మవారిశాల వరకు వెళ్లి మధ్యాహ్నం తర్వాత మెయిన్‌బజార్, పప్పులబజార్, లైట్‌పాళెం మీదుగా శివాలయానికి చేరుకుంది. రథం లాగడానికి భక్తులు పోటీపడ్డారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్‌బాలాజీ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న మహిళల కోలాటం

దివ్యాంగ పిల్లలను బడిలో చేర్పించాలి



దివ్యాంగపిల్లల కోసం సర్వే నిర్వహిస్తున్న ఎంఈఓలు

కొండాపురం, మే 23: దివ్యాంగ పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓలు ఓబులేసు, రామయ్య తెలిపారు. 18 ఏళ్ల లోపు దివ్యాంగ పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించేందుకు జూన్9 వరకు సర్వే నిర్వహిసున్నట్లు వారు తెలిపారు. వారు మండలంలోని ఓబన్నపేట అంగనవాడీ కేంద్రాన్ని సందర్శించి గురువారం సర్వే నిర్వహించారు. సాధారణ విద్యార్థుల వలె దివ్యాంగ పిల్లలకు విద్యను బోధిస్తారని, దివ్యాంగ పిల్లలను వారి తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీ తేజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : డీఎస్పీ



మాట్లాడుతున్న ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్

ప్రొద్దుటూరు క్రైం, మే 23: రాజకీయ నాయకుల వ్యాఖ్యలను తప్పుగా ప్రసారం చేసిన యూట్యూబ్ చానల్ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ హెచ్చరించారు. గురువారం ఇక్కడి యూట్యూబ్ చానల్ వారిని పిలిపించి డీఎస్పీ మాట్లాడుతూ రాజకీయ నాయకుల ప్రసంగాలను, ఇంటర్వ్యూలను క్రమబద్ధీకరించి, రాజకీయ నాయకుల మధ్య విభేదాలు సృష్టించేలా మాటలను ప్రసారం చేయవద్దని సూచించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రసారం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో యూట్యూబ్ చానల్ వారు పాల్గొన్నారు.

అసాంఘికాలకు అడ్డా - డిగ్రీ కళాశాల ఆవరణం



జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణం

జమ్మలమడుగు, మే 23: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణం అసాంఘికాలకు అడ్డాగా మారింది. కళాశాల ఆవరణలో రాత్రి, పగలు మద్యం తాగుతున్నారని స్థానికులు వాపోతున్నారు. కళాశాలకు విద్యార్థినీ విద్యార్థులు రావాలన్నా ఇబ్బందికరంగా మారింది. ఆ రోడ్డులో రామిరెడ్డిపల్లె దారి నుంచి పలుచోట్ల మందుబాబులు ఇబ్బంది కలిగిస్తున్నట్లు సమాచారం. ఆ దారిలోనే ఓ ప్రభుత్వ పాఠశాల ఉంది. కళాశాలకు పక్కనే మట్కా, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని ఆరోపణలున్నాయి. ఉత్తర కాల్వ పక్కన ఇరువైపులా బయటి నుంచి వచ్చిన వ్యక్తులు కూర్చుని ఉంటారని కొందరు మద్యం సేవిస్తుంటారని, మరికొందరు కళాశాల ఆవరణలోనే కూర్చుంటున్నారని వాపోతున్నారు. కళాశాల ప్రాంగణం అపరిశుభ్రంగా మారింది. గేటు ఎదురు దారి అసౌకర్యంగా మారింది. సిమెంటు పెచ్చులు దర్శనమిస్తున్నాయి. కళాశాల ప్రాంగణలో చెత్తాచెదారంతో విషపురుగులు సంచరిస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. కళాశాల ప్రాంగణలో సిబ్బంది చర్యలు తీసుకోవాలని కళాశాలకు గేట్లు వేయాలని పలువురు కోరుతున్నారు.

పార్కింగ్‌ను తలపిస్తున్న ఆలయ ప్రాంగణం

జమ్మలమడుగు, మే 23: జమ్మలమడుగు నారాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం వాహనాల పార్కింగ్‌లా మారింది. ప్రస్తుతం ఈనెల 20వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం ఎదురుగా వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. ఆలయానికి దక్షిణభాగంలో వ్యర్థాలు, ఇతర వాహనాలు, పార్కింగ్ చేసి ఉన్నారు. దాని పక్కనే బస్సు ఇతర వాహనాలు, స్థానికులు పార్కింగ్ ఏర్పాటు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఖాళీ సమయంలో రోజూ రాత్రి లారీలు, బస్సులు, తోపుడుబండ్లు, పార్కింగ్ చేస్తారు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఆవరణలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి



రాజుపాలెం, మే 23: ప్రముఖ పుణ్యక్షేత్రం వెల్లాల చెన్నకేశవ, సంజీవరాయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గరుడోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామస్మరణతో పురవీదుల్లో స్వామివారి వాహన సేవ సాగింది. గరుడోత్సవం చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి బీవీ నరసయ్య, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

ఘనంగా మొలకల పౌర్ణమి వేడుకలు

ఖాజీపేట, మే 23: మొలకల పౌర్ణమిని పురస్కరించుకుని సుంకేసుల ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా మొలకల పౌర్ణమి ఆనవాయితీ ప్రకారం గురువారం పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లను చేసింది.

వేడుకగా సత్యనారాయణ వ్రతం

మైదుకూరు, మే 23: పట్టణంలోని లక్ష్మీమాధవరాయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం ఘనంగా జరిగింది ప్రధాన అర్చకులు మాధవాచారి, లోకేష్ దంపతులచే వ్రతం నిర్వహించారు. స్వామి వ్రతం విశిష్ఠతను భక్తులకు వివరిస్తూ, ఆలయంలో ప్రతి నెలా పౌర్ణమిన వ్రతం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

కౌన్సెలింగ్‌పై ఉచిత అవగాహన

మైదుకూరు, మే 23: పాలిసెట్-24లో కౌన్సెలింగ్‌కు వెళ్ళే అభ్యర్థులకు ఉచితంగా అవగాహన కల్పిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి పేర్కొన్నారు. అభ్యర్థులకు కౌన్సెలింగ్ నుంచి అడ్మిషన్ల వరకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలుంటాయన్నారు. పాలిటెక్నిక్‌లో సివిల్, మెకానికల్, ఈఈఈ కంప్యూటర్, ఇంజనీరింగ్, మెటాలర్జికల్ విభాగాలు కూడా ఉన్నాయని ఆయన వివరించారు. మరిన్ని వివరాలకు 9437410521కు ఫోన్ చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు:నం. 1)మెసర్స్ శ్రీ లక్ష్మివెంకటేశ్వర ఐరన్ మార్ట్, డి. నెం.1/441-12, రాజీవ్ మార్గ్, ఆర్.ఎస్.రోడ్, కడప-516 002 నం.2) శ్రీపి.రామకృష్ణ, తండ్రి పి. నారాయణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జిఓ కాలనీ, కడప-516 002 నం.3) శ్రీ పి. మహేష్, తండ్రి పి. రామకృష్ణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జిఓ కాలనీ, కడప-516 002 నం.4) శ్రీ పి. భార్గవ్, తండ్రి పి. రామకృష్ణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జిఓ కాలనీ, కడప-516 002 నం.5) మెసర్స్ ఆర్.కె. మినరల్స్, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జిఓ కాలనీ, కడప-516 002 నం.6) శ్రీమతి సత్యవతి, భర్త పి. రామకృష్ణ, డి. నెం. 7/609-8ఎ, ఎన్‌జిఓ కాలనీ, కడప-516 002 వారి నుండి 20.05.2024 నుండి ఛార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని 19.05.2024 నాటికి మొత్తము రూ.3,22,80,158/- (రూపాయలు మూడు కోట్ల ఇరవై రెండు లక్షల ఎనభై వేల ఒక వంద యాభై ఎనిమిది మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ [illegible]

షెడ్యూల్-ఎ: (శ్రీ పి.రామకృష్ణ తండ్రి పి.నారాయణ పేరిట కలదు) [illegible]

రిజర్వు ధర: రూ. 1,30,00,000/-
(రూపాయలు ఒక కోటి ముప్పై లక్షలు మాత్రమే)

షెడ్యూల్-బి: (శ్రీ పి.రామకృష్ణ తండ్రి పి.నారాయణ పేరిట కలదు) [illegible]

రిజర్వు ధర: రూ. 85,00,000/-
(రూపాయలు ఎనభై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-సి: (శ్రీ పి.రామకృష్ణ తండ్రి పి.నారాయణ పేరిట కలదు) [illegible]

రిజర్వు ధర: రూ. 18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

షెడ్యూల్-డి: (శ్రీ పి. భార్గవ్, తండ్రి పి.రామకృష్ణ పేరిట కలదు) [illegible]

రిజర్వు ధర: రూ. 18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

షెడ్యూల్-ఇ: (శ్రీ పి.మహేష్, తండ్రి పి.రామకృష్ణ పేరిట కలదు) [illegible]

రిజర్వు ధర: రూ. 18,00,000/-
(రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ	ప్రదేశం
14-06-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, కడప శాఖ, డోర్ నం.20/979, కోఆపరేటివ్ కాలనీ ఎదురుగా, కడప-516001, టెలిఫోన్ నెం.08562-246303, సెల్ నెం.9347078105

[illegible]

ప్రదేశం : కుంభకోణం, తేదీ : 22.05.2024 అధీకృత అధికారి

రిజిస్టర్డ్ కార్యాలయం: 149, T.S.R. (బిగ్) స్ట్రీట్, కుంభకోణం, తంజావూర్ జిల్లా, తమిళనాడు-612001, CIN L65110TN1904PLC001287, టెలిఫోన్ నెం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్ www.cityunionbank.com

